తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

మంగళవారం

09 ఏప్రిల్ 2024

పేజీలు : 08

Follow :




# సోదరభావంతో కలిసిమెలిసి జీవిద్దాం..!



ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

సోదరభావంతో కలిసి మెలిసి జీవించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని న్యూ ప్రేమ్ నగర్, మోనప్ప గుట్టలో జరిగిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ముస్లిం సోదరులచేత ఉపవాస దీక్షలు విరమింపజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా పండుగలు జరుపుకునే సంస్కృతి మన సొంతమని, అదే సంప్రదాయాన్ని మనం ఇలాగే కొనసాగించాలని ఆయన అన్నారు. సర్వమతాల సారం ఒక్కటే అని, అందుకే అందరూ కలిసిమెలిసి సోదరుభవంతో నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎ ఆజీమ్ సిద్ధికి, పాండు, సలీం, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలి తదితరులు పాల్గొన్నారు.

### పండుగలు ఐక్యతకు చిహ్నాలు

పండుగలు ఐక్యతకు చిహ్నాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం హన్వాడ మండల కేంద్రము లోని హన్వాడ మజీద్‌లో ఇస్నాతి సుధాకర్ ఆధ్వర్యంలో మైనారిటీ సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ముస్లిం సోదరుల చేత ఉపవాస దీక్షలు విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎన్పి వెంకటేష్, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు రాములు, డిసిసి కార్యదర్శి కృష్ణయ్య, మండల అధ్యక్షులు మహేందర్, మహబూబ్ నగర్ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



## జల్సాలకు అలవాటు పడి వ్యక్తి దారుణ హత్య

- నిందితుడికి రిమాండ్
- ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

జల్సాలకు అలవాటు పడి ఒక వ్యక్తిని దారుణంగా హత్య జరిగిన కేసును నారాయణపేట పోలీసులు మూడు రోజుల్లోనే చేధించారు. నిందితుని పట్టుకుని రిమాండ్ కు పంపారు. కేసు వివరాలను ఎస్పీ యోగేష్ గౌతమ్ సోమవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ నెల 5న నారాయణ పేట లోని ప్రభుత్వ ఆసుపత్రి వెనకాల గల మేకల మండి దగ్గర ఒక గుర్తుతెలియని వ్యక్తిని ఎవరో చంపి కాలపెట్టారని తెలియగా అట్టి శవాన్ని చూడడానికి వచ్చిన ఫిర్యాదుదారు దానిని తన తమ్ముడైన దాసరి మారుతి శవంగా గుర్తించి అట్టి తన తమ్ముడిని చంపిన వ్యక్తులపై తగుచర్య తీసుకోమని నారాయణపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చాడు. ఈ కేసు నమోదు చేసుకున్న పోలీసులు నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచనల మేరకు

మిగతా4లో



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మఖ్తల్ ఏప్రిల్ 08 (జనం సాక్షి)**

మక్తల్ పట్టణంలో బురాన్ గడ్డ వద్ద నూర్ మసీదులో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మంజూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న తర్వాత, ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపావాస దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని, భారతదేశం కుల మతాలకు అతీతంగా అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండటం దేశ ఔన్నత్యాన్ని చాటి చెబుతుందని అన్నారు. కార్యక్రమంలో నేతలు బాలక్రిష్ణారెడ్డి, కోళ్ళ వెంకటేష్, శంషుద్దీన్, నూరుద్దీన్ , రహీం పటేల్, శాలం బిన్ ఉమర్, ఫయాజ్, కావలి తాయప్ప, రాజశేఖర్ రెడ్డి, వల్లంపల్లి లక్ష్మణ్, అన్వర్ హుస్సేన్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, ఇమ్రాన్ షేక్అన్వార్, వసీమ్,నయీమ్, అజీజ్ , ఆశఫాక్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## మాట ఇచ్చాను.. నిలబెట్టుకున్నాను

- కల్లేపల్లి గ్రామంలో కోతుల బెడదకు తెర
- ఫారెస్ట్ అధికారులు పట్టుకున్న కోతులను పరిశీలించి వాటికి ఆహారం అందించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి
- ఎమ్మెల్యే పనితీరుపట్ల హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

గత కొన్ని సంవత్సరాలుగా జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలంలోని కల్లేపల్లి గ్రామంలో కోతుల వల్ల గ్రామస్తులు ఇబ్బందులకు గురయ్యారు.



## ఖచ్చిరు గాంధీ చౌరస్తా సుందరీకరణ

- సీసీ రోడ్డు నిర్మాణంతో సస్యశ్యామలం
- రావి చెట్టుకు తివర్ణ పతాకంతో అలంకరణ

**చేర్యాల ఏప్రిల్ 08 (జనం సాక్షి):**

చేర్యాల మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ ఆకునూరు గ్రామ ఖచ్చిరు (గాంధీ) చౌరస్తాను సుందరీకరణ చేశారు. ఇటీవల ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రములోని అన్ని నియోజకవర్గాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేశారు.

మీగతా 4లో..

## ఉట్కూర్ మండల పార్లమెంట్ ఇంచార్జీలుగా బాలాకృష్ణా రెడ్డి, బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి





**మఖ్తల్ ఏప్రిల్ 08 (జనం సాక్షి)**

మక్తల్ నియోజకవర్గంలోని ఉట్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీలుగా బికేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సంగంబండ బాలాకృష్ణా రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నర్వ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డిలను నియమించారు. ఈ సందర్భంగా వారు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మరియు మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డికి 4లో..



## 11 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**మఖ్తల్ ఏప్రిల్ 08 (జనంసాక్షి)**

అక్రమంగా నిర్వహించిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్న సంఘటన నర్వ మండలంలోని బుక్కరపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ కురుమయ్య తెలిపిన ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని నర్వ మండలంలోని బెక్కరపల్లి గ్రామం లో ఆదివారం నమ్మదగిన సమాచారం మేరకు ఏరుకలి రాము ఇంటిలో అక్రమంగా నిల్వ చేసిన 24 బ్యాగ్స్ అందజ 11 క్వింటాల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం విచారించగా ఎరుకలి హరీష్ మండలంలోని పెద్దకడ్మూర్ గ్రామం చుట్టూ ప్రక్కల కొని ఇంట్లో నిల్వ చేశాడని తెలిపారు. అనంతరం రేషన్ బియ్యాన్ని పట్టుకొని సీజ్ చేసి కేసు బియ్యం నిలో ఉంచిన రాముపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సి కురుమయ్య తెలిపారు.




## ఘనంగా అమావాస్య పూజలు

**మల్దకల్ ఏప్రిల్ 8 (జనం సాక్షి)**

ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం అమావాస్య సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం దినదినాభివృద్ధి చెందుతూ భక్తులను అలరిస్తున్నది. ఉదయం దేవాలయంలో వాల్మీకి పూజారులు అర్చకులు పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి భక్తులకు అందుబాటులో ఉండి సేవలందించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు రాయచూరు జిల్లా గదారం గ్రామ వాస్తవ్యులు అయిన గట్టు ఈరన్న సత్యమ్మ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అలాగే రాత్రి శాంతినగర్ శివ శివాని టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దపల్లి అజయ్, వీరారెడ్డి, నరేందర్, మధు, తదితరులు పాల్గొన్నారు.



## వాహన తనిఖీల్లో నగదు పట్టివేత

**కృష్ణ ఏప్రిల్ 08 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సోమవారం మండల పరిధిలోని కృష్ణ సరిహద్దు రాష్ట్రాల బోర్డర్ చెక్ పోస్ట్‌లో 56,000/-వద్ద పట్టుకోవడం జరిగింఎని ఎస్సై నవీద్ తెలిపారు. పట్టుబడిన అమౌంట్ 56,000/- మొత్తాన్ని గ్రివియస్ కమిటీకి పంపించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు జిల్లాలో ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర విలువైన వస్తువులు రవాణా చేయరాదని ఒకవేళ అలాంటివి తీసుకెళ్లే సమయంలో తగు పత్రాలు కలిగి ఉండాలని, లేనియెడల వాటిని సీజ్ చేయడం జరుగుతుందని ఎసై తెలిపారు.

# నీటి ఎద్దడి కరెంట్ కోతలపై మండల సభ్యుల ఆగ్రహం

### నివారణ చర్యలు చేపట్టాలని ఎంపిపి ఆదేశం



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట మండలంలో దినదినానికి తాగునీటి ఎద్దడి కరెంట్ కోతలు ఎక్కువ అవుతున్నాయని మండల పరిషత్ సభ్యులు ప్రభుత్వం పై అధికారులపై మండిపడ్డారు. సోమవారం ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. సమావేశానికి ఎంపీడీఓ శ్రీనివాస్ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో జాజాపూర్ ఎంపిటిసిలు ఆర్.ప్రభాకర్ ,శేఖర్ మాట్లాడుతూ గతంలో ఒక్క ట్యాంక్ ఉన్నా నీటి సరఫరా బాగా ఉండేదని కానీ నేడు మూడు ట్యాంకులు నిర్మించినా ప్రజలకు నీళ్ళు అందడం లేదని అన్నారు. పూర్తి స్థాయిలో నీటిని సరఫరా చేసి ప్రజల నీటి ఎద్దడి తీర్చాలని డిమాండ్ చేశారు. సింగారం ఎంపిటిసి రాంరెడ్డి మాట్లాడుతూ ఎక్లాస్ పూర్ గ్రామంలో ప్రసిద్ది చెందిన వెంకటేశ్వర జాతర నుంచి నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న అధికారులు పట్టించు కొకపోవడం పట్ల మండిపడ్డారు. పైగా పైప్ లైన్ కోసం తవ్విన రొడ్డుతో అంతర్గత రహదారి అధ్వాన్నంగా మారి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ వెంటనే నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాగా కరెంట్ కోతలు విపరీతం అయ్యాయని పంటలు ఎండపోతున్నాయని పలువురు సభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు. అలాగే అమ్మడానికి వెళితే తరుగు పేరున దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు చొరవ చూపి కరెంట్ కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని పంటను కాపాడాలని తరుగుపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎంపిపి ఆదేశించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ నివేదిక సమర్పించారు.

## ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై




**మక్తల్ ఏప్రిల్ 08 (జనంసాక్షి)**

షడ్రుచుల సమ్మేళనంతో తెలుగు కొత్త కాంతిని తీసుకువచ్చే శ్రీ క్రోధి నామ సంవత్సరం మండల ప్రజలకు పాడి పంటలు, సుఖ సంతోషాలతో ఆనం దమయ జీవితాన్ని ప్రసాదించాలని కోరుతూ నర్వ మండల ప్రజలకు స్థానిక ఎస్సై కురుమయ్య ఉగాది శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా తన కార్యాలయం నుండి సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై కురుమయ్య మాట్లాడుతూ "ఉగ" అంటే నక్షత్ర గమనం అని, "ఆది" అంటే ఆరంభం అని ఇదే "ఉగాది"కి అర్థమన్నారు. వేపపూ త, చింతపడు, కొత్తబెల్లం, మామిడి కాయ, కారం, ఉప్పులను మిలితం చేసి తయారు చేసే ఉగాది పచ్చడి స్వీకరించే అదృష్టం భారతీయలకే సొంతం అన్నారు. ఉగాది పచ్చడి శరీరాన్ని వజ్ర సమానం చేస్తుందని వైద్య శాస్త్రం చెబుతుందన్నారు. వసంతాగమనంతో ప్రకృతి ముస్తాబై ఆకుపచ్చని పొదరిల్లు పూల పూత తో పులకరిస్తాయని, ఆమని రాకతో ప్రకృతి వెల్లువి రుస్తుందన్నారు. నూతన సంవత్సరం తొలి రోజన జరుపుకునే తొలి పండగ శ్రీ క్రోధి నామ సంవత్స రం జిల్లా ప్రజలకు కొత్త శోభను అందించాలని, సంతోషంగా ప్రశాంతంగా పండుగ జరుపుకోవా లని కోరుకుంటూ ప్రజలకు ఎస్సై శుభాకాంక్షలు తెలిపారు

## ఉమామహేశ్వరాలయంలో వైభవంగా అమావాస్య వేడుకలు

**మక్తల్ ఏప్రిల్ 08 (జనంసాక్షి)**

మక్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్‌లో వెలసిన శ్రీ ఉమామహేశ్వరాలయంలో అమావాస్య వేడుకలు వైభవంగా జరిగాయి .సోమవారం అమావాస్య సందర్భంగా స్వామివారికి తెల్లవారుజామున 4:30 గంటలకు మహాన్యాసపూర్వక అభిషేకం నిర్వహించారు. అమావాస్యను పురష్కరించుకుని పలువురు భక్తులు స్వామి వారికి అభిషేకం చేయించి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక అలంకరణ, భజన కార్యక్రమాలు జరిగాయి. మధ్యాహ్నం 1:00 గంటకు మహా మంగళహారతీ అనంతరం దండె రత్నమ్మ ,బస్వరాజ్ దంపతులు కుటుంబ సభ్యులు అన్నదాన కర్తలుగా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ



కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిద్దిరామయ్య స్వామి, ఆలయ కమిటీ సభ్యులు చిన్న కృష్ణయ్య, పోలేపల్లి అనంత కుమార్ ,బి.శ్రీనివాసులు, నారాయణరెడ్డి, వి.అంజయ్య, సివి. నాని, తిప్పిరెడ్డి ,బి. నాగరాజు, సివి.ప్రవీణ్, గుడిగండ్ల శ్రీనివాస్ రెడ్డి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి



**మఖ్తల్ ఏప్రిల్ 08 (జనంసాక్షి)**

పార్లమెంటు ఎలక్షన్లో ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్సై అబ్దుల్ ఖాదర్ తెలిపారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా సోమవారం సాయంత్రం మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలు అయినా ఉజ్జెల్లి, ఖైరంపల్లి గ్రామాలలో పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు కవాతు నిర్వహించడం జరిగింది అని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా మగానూర్ ఎస్సై అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు, ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజలంతా నచ్చిన వ్యక్తికి ఓటు వేసేలా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూస్తామని ఎస్సై తెలిపారు. ప్రజలకు ఎన్నికల పట్ల ఆభద్రత భవం లేకుండా భరోసా కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుద పోలీస్ బలగాలు, పోలీసులు, తది తరులు పాల్గొన్నారు.



## మతోన్మాద, అవకాశవాద పార్టీలను ఓడించండి'

### మీడియా సమావేశంలో సిపిఐ (ఎం) ఎంపీ అభ్యర్థి జహంగీర్

**చేర్యాల ఏప్రిల్ 08 (జనం సాక్షి):**

పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద, అవకాశవాద పార్టీలను ఓడించి నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తున్న భువనగిరి స్థానంలో సిపిఐ (ఎం)ను గెలిపించాలని ఆ పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి.జహంగీర్ ప్రజలకు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాల కార్యకర్తల సమావేశం సోమవారం చేర్యాల పట్టణంలోని వాసవి గార్డెన్ లో ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్ మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల నిరుద్యోగం, పేదరికం, ఆకలి పెరిగి పోయాయని, అంతేకాకుండా మతోన్మాద విధానాలు అనుసరిస్తూ ప్రజలను విడదీస్తూ దేశ లౌకిక తత్వాన్ని ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్న మతోన్మాద రాజకీయాలను ఓడించాలని పిలుపునిచ్చారు. నీతి, నిజాయితీ పోరాటాల వారసత్వం కలిగిన సిపిఐ (ఎం) భువనగిరి పార్లమెంటు స్థానంలో పోటీ చేస్తుందని తెలిపారు. సిపిఐ (ఎం) పార్టీని గెలిపించి పార్లమెంటుకు పంపించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎమ్. అడివయ్యా, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్, కాముని గోపాలస్వామి, శేట్టిపల్లి సత్తిరెడ్డి, సందబోయిన ఎల్లయ్య, గోద్దుబర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, నక్క యాదవ రెడ్డి, బండకింది అరుణ్ కుమార్, చోప్పరి రవికుమార్, రాళ్లబండి నాగరాజు, కృష్ణారెడ్డి, దాసరి ప్రశాంత్, తాడూరి రవీందర్, అమ్ముల బాల నరసయ్య, ఆత్తిని శారద, నవీన, తాటికొండ రవి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలన్నదే మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి లక్ష్యం

## జిల్లా మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 8 (జనం సాక్షి)**

కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమం కోసం సీనియారిటీ వుండి అక్రిటేషన్ కలిగిన వారికి మొదట ఇవ్వాలని రెండో విడతగా మిగతా జర్నలిస్టులకు ఇవ్వాలని ఆనాటి ప్రభుత్వ నిర్ణయం మేరకు వనపర్తి పట్టణములో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, కలెక్టర్, అర్‌డిఓ, ఎంఆర్‌ఓతో సమావేశాలు జరిపి ప్రభుత్వ స్థలాలు గుర్తించాలని ఆదేశించారని ఆర్ఎస్ వనపర్తి జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తెలిపారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం అధికారులు మునిసిపాలిటీ పరదిలోని శ్రీనివాసపూర్ శివారులో ప్రభుత్వ స్థలం గుర్తించడం జరిగిందన్నారు. ఈ స్థలం అంతా రాళ్ళు గుట్టలుగా ఉండి నిర్మాణానికీ అనువుగా లేకుంటే మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి జర్నలిస్టులతో కూడిన ఒక కమిటీ వేసి



వారి ద్వారా నిరంజన్ రెడ్డి సొంత డబ్బులు పదిలక్షలు ఖర్చు పెట్టి చదును చేయించడం జరిగిందని తెలిపారు. అధికారుల పర్యవేక్షణలో లే అవుట్ వేసి ప్లాట్లుగా చేయడం జరిగిందని. ఇట్టి ప్లాట్లను ఐదుగురు సీనియర్ జర్నలిస్టుల కమిటీ ద్వారా అక్రిటేషన్ ఉండి సీనియారిటీ పరంగా కేటాయించి తహసిల్దార్ ద్వారా పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని ఇట్టి ప్లాట్లు జర్నలిస్టులకు మాత్రమే కేటాయించడం జరిగింది. ప్లాట్లు రాని జర్నలిస్టులకు అధికారుల చేత గుర్తించి ఇవ్వాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ విధంగా పారదర్శకంగా ప్లాట్లు పంపిణీ చేస్తే కొందరు ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ పార్టీ వారితో కుమ్మకై ఆక్రోశంతో తమకు ప్లాట్లు దక్కలేదని అక్కసుతో రాత్రి, రాత్రికి దొంగల మాదిరి ప్లాట్ల రాళ్ళు విరగ్గొట్టి గందరగోళం చేసి కాంగ్రెస్ పార్టీ సహకారంతో ప్లాట్లు రద్దు చేయాలని ఫిర్యాదు చేయడం సమంజసమా అని ప్రశ్నించారు. సాటి జర్నలిస్టులకు అన్యాయం చేయడం ధర్మమా మీకు చేతనైతే లబ్ధిదారులకు అన్యాయం చేయకుండా మిగతా జర్నలిస్టులకు ప్లాట్లు వచ్చేవిధంగా మీరు కుమ్మకైన కాంగ్రెస్ పార్టీతో మాట్లాడి న్యాయం చేయొచ్చు కదా అని సూటిగా ప్రశ్నించారు. బురద చల్లడం మాని గత పాలకుల,ప్రస్తుత పాలకుల విధానాలు గమనించి వాస్తవాలు వార్తలుగా వ్రాసి జర్నలిజానికి వన్నె తెచ్చే ప్రయత్నం చేయాలి అని హితవు పలికారు.

# మైనార్టీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

## జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ప్రసాదరావు

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 8 జనం సాక్షి:**

2024 -25 విద్యాసంవత్సరానికి గాను యుపిఎస్‌సి, సిఎస్ఏటి -2025 పరీక్ష కోసం 100 మంది మైనారిటీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి యం. ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. మెదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులందరు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోగలరని, ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన వుంటుందని, రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళ అభ్యుర్థులకు 33.33 శాతము సీట్లు, అన్ని రిజర్డు కేటాగిరిలలో వికలాంగులకు 5 శాతము సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఆప్టిట్యూడ్ టెస్ట్ లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలోని సాధారాణ, ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటి అభ్యర్థులు ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, జైన్, బుద్దిస్ట్, పార్సీలు మార్చి 15 నుండి ఏప్రిల్ 22 వరకు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోగలరనీ, పరీక్ష తేది ఏప్రిల్ 28న ఉదయం 10-30.ని.ల నుండి మద్యాహ్నం 12-30.ని.ల వరకు జిల్లా కేంద్రములోగల మైనారిటీస్ రెసిడెన్సియల్ పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించబడునని, ఆసక్తి గల మైనారిటీ అభ్యర్థులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగపరచుకోగలరనీ ,మరిన్ని వివరాలకు 040 -23236112 నెంబర్ లేదా వెబ్ సైట్‌లో గాని సంప్రదించగలరని ఆయన తెలిపారు.



# శీ క్రోధినామ సంవత్సర పంచాంగం అవిష్కరించిన రావుల

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 8 (జనం సాక్షి)**

ఓరుగంటి. మనోహర్ శర్మ రచించినశ్రీ క్రోధినామా సంవత్సర ఉగాది పంచాంగాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి అవిష్కరించారు. ఓరుగంటి నాగరాజు ఈ సందర్భంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ ఉగాది ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.కొత్త సంవత్సరములో ప్రజల స్థితగతులను వివరిస్తూ పంచాంగాన్ని రచించిన మనోహర్ శర్మ కి కృతజ్ఞతలు తెలిపారు. రావుల వెంట మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, బాలు నాయుడు, ముద్దుసార్, అమరేందర్ ఉన్నారు.

# భానుడి ప్రతాపానికి వాటర్ బెల్‌తో చెక్

**మక్తల్ ఏప్రిల్ 08 (జనం సాక్షి)**



ఊట్కూరు మండల పరిధిలోని చిన్నపొర్ల ఉన్నత పాఠశాలలో వాటర్ బెల్ (నీటి గంట) కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేసవి ప్రతాపాన్ని దృష్టిలో ఉంచుకొని పిల్లలు వేసవి ప్రతాపానికి తట్టుకునే విధంగా తప్పకుండా ప్రతి గంటకు ఒకసారి నీళ్లు తాగడం వల్ల ఎంతో ఉపయోగ ఉంటుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఇది పాఠశాలకు వచ్చిన సమయంలోనే కాకుండా ఇంటి దగ్గర కూడా కొనసాగించాలని కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించి వారితో కూడా అమలు చేయాలని సూచించారు. మట్టి కుండలో నీళ్లు తాగాలని నిమ్మరసం, మజ్జిగ, పెరుగు తీసుకోవాలని వేసవికి సంబంధించిన పూర్తి జాగ్రత్తలు తీసుకోకపోతే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు. ముందు జాగ్రత్తలు పాటించడం వల్ల అన్ని రకాల సురక్షితమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు రాయల్ హన్నా, ఉపాధ్యాయులు నరసింహ, భాస్కర్, లక్ష్మణ్, శవంత, రఘు, జ్యోతి, రేవతి, వాణి, డిఆర్పి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు అప్పం అనంత రాములు

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



మహబూబ్ నగర్ పట్టణంలోని కొత్త బస్టాండ్ దగ్గర పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రమును సోమవారం జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు అప్పం అనంత రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్ని తీర్చేందుకు గత 5 సంవత్సరాలుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని, అందులో భాగంగానే ఈసారి కూడా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ వేసవి కాలంలో ప్రజలు ఈ చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మానవసేవయే మాధవసేవ అన్నట్లు పద్మజాలి యువజన సంఘం ఆధ్వర్యంలో మానవ సవ చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు. వేసవి ప్రారంభంలోనే ఈసారి ఎండలు విపరీతంగా ఉన్నాయని వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పద్మశాలి యువజన సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, ఇలాంటి సేవ కార్యక్రమాల్లో తాను భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు జన్ను రామచంద్రయ్య, సూర్య ప్రతాప్, పల్నాటి బాలరాజ్, బిజ్జ శంకర్, బుచ్చన్న, జన్ను వెంకటేష్, కోడి సుకుమార్, దాసు వెంకటేష్, కోడి రాజశేఖర్, సత్యం, యూత్ అధ్యక్షులు నీలి కిషోర్, శ్రీనివాస్, ప్రవీణ్, సంతోష్, అంజి, రాములు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# 9వ వార్డ్‌లోని సమస్యలు పరిష్కరించండి

**మక్తల్, ఏప్రిల్ 8 (జనం సాక్షి):**




మక్తల్ పురపాలక పట్టణంలోని 9వ వార్డులో లోని చర్చి వెనకాల కాలనీలో గత కొన్నేళ్లుగా కాలనీవాసులకు సరైన రోడ్డు మార్గము లేక ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు పెయింటర్ రాజు, నవీన్, ఆనంద్ కుమార్ లు సోమవారం పురపాలక కార్యాలయంలో ఇన్ వార్డులో అధికారికి వినతిపత్రాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ తొమ్మిదవ వార్డులో సమస్యలు చాలా ఉన్నాయని ముఖ్యంగా ఈ కాలనీవాసులకు వెళ్లడానికి సరైన రోడ్డు లేకపోవడం రోడ్డు మధ్యలో ముళ్ళ కంపలతో, మురుగునీటితో గుంతల మయంగా ఉందని మా కాలనీకి సిసి రోడ్ అలాగే డ్రైనేజీ కాలువలు మంజూరు చేయాలని కోరారు. రోడ్డు, డ్రైనేజీ మంజూరు అయ్యే వరకు తాత్కాలికంగా రోడ్డు మధ్యలోని చెట్లను తొలగించి మొరం మన్నుతో రోడ్డు ఏర్పాటు చేయాలని వారు పురపాలక కమిషనర్‌కు వినతిపత్రం అందించినట్టు తెలిపారు. ఇదివరకు వార్డు కౌన్సిలర్ కు సమస్యను తెలియజేయగా వారు అధికారులకు ఫోన్ చేసి పిలిచి సమస్యను వివరిస్తానని చెప్పారు కానీ అధికారులు రాలేదని వాపోయారు. ఇకనైనా కాలనీవాసుల సమస్యలు అధికారులు పరిష్కరిస్తారని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## జల్సాలకు అలవాట్లు పడి వ్యక్తి దారుణ హత్య

**మొదటి పేజీ తరువాయి..**

నారాయణపేట డిఎస్పి లింగయ్య ఆధ్వర్యంలో నారాయణపేట సీఐ కే శివశంకర్ వారి సిబ్బందితో విచారణ జరిపారు. ఈ విచారణలో దాసరి మారుతిని ఉప్పరి నర్సింహులు అలియాస్ నజీర్ అనే వ్యక్తి చంపినాడని తేలిందని తెలిపారు. నిందితునికి తల్లిదండ్రులు తోబుట్టువులు ఎవరూ లేరని చిన్నతనంలోనే తండ్రి మరణించగా గత కొద్దికాలం క్రితం తల్లి కూడా మరణించిందని తెలిపారు. దాంతోని ఇతను జల్సాలకు అలవాటు పడి, దొంగతనాలు చేసి జైలుకు కూడా వెళ్లి వచ్చినాడని ఇతనిపై నారాయనపేట పోలీస్ స్టేషన్లో సస్పెక్ట్ షీట్ కూడా ఉందని తెలిపారు. నేరస్థుడు మృతుడు ఈ నెల 4 న సాయంత్రం 11 గంటల తర్వాత తాగిన దగ్గర అయిన గొడవలో మృతుడు నిందితుని వద్దన ఉన్న కొంత పైకము, మద్యమును గుంజుకొనుటకు ప్రయత్నించగా ఇద్దరి మధ్య గొడవ అయిందని తెలిపారు. ఈ గొడవతో కోపద్రికుడైన నిందితుడు మృతుడు అయిన దాసరి మారుతిని ప్రభుత్వ ఆసుపత్రి వెనకాల ఉన్న మేకల మండి దగ్గరికి తీసుకెళ్లి రాయితో బలంగా తలపై కొట్టి కొట్టి చంపినాడని తెలిపారు. తర్వాత అప్పుడు నింధితుడు నజీర్ చొక్కా పై రక్తపు మరకలు ఎక్కువగా పడటంతో దానిని అక్కడే మృతదేహంపై పడవేసి తన దగ్గర అగ్గిపెట్టెతో నిప్పంటించి ఆ తర్వాత కేవలం ప్యాంటుతోనే తన ఇంటికి వెళ్లిపోయాడు అని తెలిపారు. సోమవారం నిందితుని పట్టుకున్నాక అతని ఇంటి వద్ద నుండి హత్య చేసిన రోజు అతను వేసుకున్న రక్తపు మరకలు కలిగిన ప్యాంట్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. నిందితుడిని రిమాండ్ కు పంపామని తెలిపారు. ఈ కేసును చేదించడంలో కృషి చేసిన సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## మాట ఇచ్చాను..నిలబెట్టుకున్నాను

**మొదటి పేజీ తరువాయి..**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రచారం నిర్వహిస్తుండగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి నేను గెలిచిన వెంటనే మీ గ్రామంలో కోతుల బెడద లేకుండా చేస్తానని మాట ఇచ్చారు . ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించి కోతులను పట్టించారు. సోమవారం జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి గ్రామానికి వెళ్లి ఫారెస్ట్ అధికారులు పట్టుకున్న కోతులను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే కోతులకు ఆహారంగా వివిధ రకాల పళ్ళను అందించారు. కోతుల బెడద నుండి కాపాడినందుకు ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి 18 లక్షలు మంజూరు చేశామన్నారు. రంగారెడ్డి గూడ గ్రామం నుండి కల్లేపల్లి గ్రామం మీదుగా ఈద్గాన్ పల్లి, రాజాపూర్ వరకు నెక్లెస్ రోడ్ మంజూరు అయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల మంజూరు చేశారని, వాటిని పార్లమెంట్ ఎన్నికలు ముగిశాక ప్రతి గ్రామంలో ఉన్న నిరుపేదలకి అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖచ్చిరు గాంధీ చౌరస్తా సుందరీకరణ

**మొదటి పేజీ తరువాయి..**

జనగామ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి పతాపరెడ్డి సహకారంతో గ్రామానికి 10 లక్షల రూపాయలు కేటాయించగా 5లక్షల వ్యయంతో ఖచ్చిరు గాంధీ విగ్రహం చౌరస్తా చుట్టు ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణం చేసి మధ్యలో ఉన్న రావి చెట్టు చుట్టూ ప్రయాణికులు ప్రజలు కూర్చునేందుకు రౌండ్ స్టాండింగ్ నిర్మించారు. రావి చెట్టుకు కషాయం, తెలుపు, ఆకుపచ్చ మూడు రంగులు వేసి మధ్యలో అశోక చక్రం పెట్టి చెట్టుకు తివర్ణ పతాకం దించి అలంకరణ చేసి సుందరికరణ చేశారు. రావి చెట్టును మూడు రంగుల జాతీయ జెండాతో తీర్చిదిద్దడంతో ప్రజలను ఆకర్షించేలా కనిపిస్తుంది. ఆ ప్రాంతం సస్యశ్యామలంగా పరిశుభ్రంగా మారడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఉట్కూర్ మండల పార్లమెంట్ ఇంచార్జీలుగా బాలాక్రిష్ణా రెడ్డి, బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి..**

హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మాకిచ్చిన అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని ఉట్కూర్ మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులతో, కార్యకర్తలతో, మండల మరియు గ్రామ అధ్యక్షులతో, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాలతో, కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘాలతో త్వరలోనే సమావేశమై మన ముఖ్య మంత్రి, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలయ్యే సంక్షేమ కార్యక్రమాలను, రాబోయే రోజులల్లో జరగబోయే అభివృద్ధిని మరియు మక్తల్ – నారాయణపేట – కొడంగల్ ఎత్తిపోతల పథకం వల్ల రైతాంగానికి మరియు ప్రజలకు ఏ విదంగా ఉపయోగ పడుతుందో తెలియజేసే విదంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. వంశీచంద్ రెడ్డి విజయమే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

## సదాశివపేట మండల బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

- **పాల్గొన్న బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి**
- **భారీ మెజార్టీయే లక్ష్యంగా పని చేయండి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**

**సదాశివపేట ఏప్రిల్ 8 జనం సాక్షి :**

ప్రజాసేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చా.. ఒక్క అవకాశం ఇవ్వండి.. గెలిస్తే 100 కోట్లతో పివిఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రజాసేవ చేసి తరిస్తానని..మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి అన్నారు. సోమవారం సదాశివపేట మండల కేంద్రంలోని దుర్గఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ మండల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేండ్లలో పోని కరెంట్, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎందుకుపోతున్నది.. కేసీఆరే కావాలి, కరెంట్ రావాలి" అని అన్నారు. కలెక్టర్‌గా ఖ్యాతి ఇచ్చిన ఈ గడ్డే తనకు రాజకీయ జీవితం కూడా ఇవ్వాలని కోరారు. ఈ జిల్లాకు కలెక్టర్‌గా, జాయింట్ కలెక్టర్‌గా పనిచేశానన్నారు. పార్లమెంట్‌లో ఒక మాజీ కలెక్టర్‌గా, మెదక్ ఎంపీగా అడుగుపెట్టే అవకాశం లభించడం తన అదృష్టమన్నారు. కలెక్టర్‌గా పనిచేసే సమయంలో తన దగ్గరికి వచ్చే వాళ్లను తన తోబుట్టువులుగా చూశానని, ఎంతో బాధ్యతాయుతంగా పనిచేశానన్నారు. తనకు డబ్బు మీద యావలేదని.. పేదలకు సేవ చేయడం మీదనే దృష్టి ఉందని వెంక ట్రామిరెడ్డి అన్నారు. తాను చేసే సేవ నా తర్వాత కూడా 50 ఏండ్లు పేరు నిలిచి ఉండాలన్నదే తన ధ్యేయం అన్నారు. తన ఉమ్మడి కుటుంబ సభ్యుల సహకారంతో రూ.100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేసి అండగా ఉంటానన్నారు. యువతకు కోచింగ్ కేంద్రా లు, వృత్తి శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి జాబ్ మేళా వేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. సదాశివపేట పట్టణ, మండలంలో తనకు భారీ మెజార్టీ వస్తుందని, ఎంపీగా తాను గెలవడం ఖాయమన్నారు. పెద్ద ఎత్తున తరలి వచ్చిన గులాబీ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సదాశివపేట బీఆర్ఎస్ ఇలాఖా అని, సంగారెడ్డి నియోజక వర్గంలో సదాశివపేట మండలంలో ఎప్పుడూ భారీ మెజార్టీ అందిస్తున్నదన్నారు. ఈ సన్నా హక సమావేశానికి ముఖ్య అతితులుగా వెంకట్రాంరెడ్డితో పాటు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, పట్నం మాణిక్యం రాజేశ్వరరావు దేశ్పాండే, కసాల బుచ్చిరెడ్డి ,ఆత్మకూర్ నగేష్ హాజరయ్యారు. పార్టీ బలోపేతానికి నాయకులకు, శ్రేణులకు వారు తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్



మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. ఎన్నికల్లో కార్యకర్తలందరూ రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో మీరు చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. అదే తరహాలో వచ్చే ఎంపీ ఎన్నికల్లో కూడా మరింత ఉత్సాహంతో పని చేసి మెదక్ ఎంపీగా వెంకట్రామిరెడ్డిని ఆదరించి, భారీ మెజార్టీతో గెలిపిస్తే సేవకుడిగా పని చేస్తారని చెప్పారు. మెదక్ ఎంపీ అభ్యర్థిని గెలిపించుకొని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలన్నారు. వచ్చే ఎన్నికల్లో మెదక్ లోక్ సభ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి భారీ మెజార్టీయే లక్ష్యంగా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శృంగేరి పీఠాధిపతిని కలిసిన గోమారం వేద పండితులు

**శివ్వంపేట ఏప్రిల్ 8 (జనం సాక్షి):**

ధర్మ పరిరక్షణ కోసం భగవంతుడు చతుర్వేదములను సృష్టించాడు, లోక కళ్యాణ అర్థం మండల పరిధిలోని గోమారం గ్రామానికి చెందిన వేద పండితులు శాస్త్రుల అయోధ్య రామశర్మ, శశిధర్ శర్మ, రాజశేఖర్ శర్మ, చండీ ప్రసాద్ శర్మ, చండీక శర్మ, లక్ష్మణ్ శర్మలు మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో త్వరలో ఐదు రోజులపాటు నిర్వహించబోయే చతుర్వేద మంత్ర హవనం, రుద్ర హవాన సయిత శ్రీ లలిత పంచర్చన హెూమం యొక్క పూజాది క్రతువులకు తమరు విచ్చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ, వేద పండితులు సోమవారం శృంగేరి జగద్గురువులు భారతీ తీర్థ మహా స్వామీవారు, విధుశేఖర భారతీ స్వామిలను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు. అలాగే రంగంపేట పీఠాధిపతి మాధవనంద సరస్వతీ స్వామీజీ వారిని కూడా కలిసి చతుర్వేద యాగానికి రావలసిందిగా పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ సృష్టికి మూలం అయినటువంటి జగన్మాత ఆశీస్సులతో పంచ అర్చన హెూమం జరుపబడుతుందన్నారు. 5 పెద్ద హెూమ గుండాలను ఏర్పాటుచేసి, ఐదు రోజులపాటు 4 వేదాల హవనము నిర్వహించడం జరుగుతుంది. ఈ యాగం నాభూతో నా భవిష్యతి అనే విధంగా



ఇప్పటివరకు తెలంగాణ ప్రాంతంలో ఇక్కడ జరగని విధంగా యాగ క్రతువును నిర్వహించడం జరుగుతుందన్నారు. ఐదు రోజులపాటు జరిగే ఈ హెూమాలకు తెలంగాణ ప్రాంతంలోని వివిధ జిల్లాల నుంచి 40 మందికి పైగా రుత్వికులు, ప్రముఖ పీఠాధిపతులు, వేద పండితులు హాజరుకానున్నట్లు వారు వెల్లడించారు. కాబట్టి భక్తులు యాగానికీ పెద్ద సంఖ్యలో హాజరై క్రతువులను తిలకించి, వేదమాత ఆశీస్సులు పొందాలని పండితులు కోరారు.

## మెదక్ బిఆర్ఎస్ వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం



**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ రహీముద్దీన్.**

**దౌల్తాబాద్ ఏప్రిల్ 8(జనం సాక్షి)**

మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెంకట్రాంరెడ్డిని బారీ మెజార్టీతో గెలిపిస్తామని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సయ్యద్ రహీముద్దీన్ అన్నారు. నూతనంగా ఎన్నికైన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సయ్యద్ రహీముద్దీన్ ను దౌల్తాబాద్ మండల బిఆర్ఎస్ నాయకులు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తా, ఎవరికి ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని కార్యకర్తలు అధైర్య పడకుండా మెదక్ ఎంపీ సీటు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి. రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని కార్యకర్తలు నిరుత్సాహ పడకుండా పార్టీ కోసం పనిచేయాలి కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను కడుపులో పెట్టుకుని చూసుకుంటానాని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉమ్మడి నరసింహారెడ్డి, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు నర్రా రాజేందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు స్టీవన్ రెడ్డి, దార సత్యనారాయణ, నల్ల ఆంజనేయులు, రాజిరెడ్డి,సల్ల స్వామి, యూత్ నాయకులు సయ్యద్ ఖాళీలోద్దిన్, పవన్,శేఖర్,మల్లేష్, మణికంఠ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభించాలి

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



**సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 08 (జనం సాక్షి)**

జిల్లాలో అన్ని మండలాలలో ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను 24 గంటలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సోమవారం కలెక్టరేట్లో మీ సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లర్లు ఐకేపీ ఏపీవోలు సహకార సంఘాల సీఈవోలు ట్రాన్స్పోర్ట్ వ్యవసాయ శాఖ ఏఈవోలు మండల వ్యవసాయ అధికారులతో రబి యాసంగి 2023-24 వరిధాన్యం కొనుకోలు సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మంగళవారం నుండి పూర్తి స్థాయిలో జిల్లాలో ఐకెపి సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేయనున్న కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండాలన్నారు ఇప్పటికే 143 కేంద్రాలు ప్రారంభించినట్లు ఆమె తెలిపారు కొనుగోలు కేంద్రాలలో టార్పులిన్స్ తగినన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోకుండా రైతులు ఇబ్బంది పడకుండా పగడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. గన్ని బ్యాగులు అవసరమైనన్ని సేకరించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం తేమశాతం 17% ఉండాలని అన్నారు. కాలు లేని నాణ్యమైన దాన్ని రైతులకు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా చూడాలన్నారు. రైతులకు తూకం వేసిన 24 గంటల్లో డబ్బులు చెల్లించేలా చూడాలన్నారు . తూకంలో మోసాలు రాకుండా తూనికలు కొలతల శాఖ అధికారులు జిల్లాలోని అన్ని ధర్మ కంఠాలు రైస్ మిల్లర్ల వద్ద ఉన్న ధర్మ కంఠాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. రక్షిత్లలో దిద్దుబాటులకు, అవకాశం ఇవ్వకుండా, తరుగు,తాలు వంటివి అరికట్టాలన్నారు. ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. మాయిచ్చర్ మిషన్లు రిపేరు ఉంటే ముందుగానే పరిశీలించుకోవాలన్నారు. రైతులందరికీ ఒకేరోజు టోకెల్లో జారీ చేయకూడదని అన్నారు. వచ్చిన ప్యాడి వచ్చినట్లే తూకం వేసి పంపాలన్నారు, రైతులకు సకాలంలో నగదు అందేటట్లు చూడాలన్నారు. రైతుల నుండి ఎటువంటి ఫిర్యాదులు అందకూడదని ఆదేశించారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని కొనుగోలు కేంద్రాల వద్ద టెంట్లు కుర్చీలు తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అందుబాటులో ఉంచాలని తెలిపారు. డిఆర్డిఏ ఐకేపి సెంటర్లు, 101కి గాను 75 సెంటర్లు ప్రారంభమైనట్లు, పిఏసిఎస్ 98కి గాని 56 సెంటర్లు, డీసీఎంఎస్ 12 సెంటర్లు ప్రారంభించినట్లు తెలిపారు. 211 సెంటర్లు కు 143 ప్రారంభమయ్యాయి అని తెలిపారు. టార్పరిన్లు 7156, మెయిచర్ మిషన్లు 323, వేయింగ్ మిషన్లు 314, ప్యాడి క్లీనర్లు 249 ఉన్నాయన్నారు. ప్రారంభం కానీ సెంటర్లు వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. అదనపు కలెక్టర్ మాధురి (రెవిన్యూ), డిఆర్డివో జ్యోతి, డిసిఓ టి ప్రసాద్, డిసిఎస్ఓ వనజాత, డిఎంసిఓ కొండలరావు, డిఏఓజెడి నరసింహ, మార్కెటింగ్ శాఖ ఛాయాదేవి , రైస్ మిల్లర్లు ఐకేపీ ఏపీవోలు సహకార సంఘాల సీఈవోలు ట్రాన్స్పోర్ట్ వ్యవసాయ శాఖ ఏఈవోలు మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



## తొందరపడి ధాన్యాన్ని బయట విక్రయించవద్దు

**శివ్వంపేట ఏప్రిల్ 8 (జనం సాక్షి):**

తొందరపడి రైతులెవ్వరు వారి యొక్క వరి ధాన్యాన్ని బయట విక్రయించవద్దని తహసీల్దార్ శ్రీనివాస్ చారి, సొసైటీ సీఈవో మధు యాదవ్ లు సూచించారు. మండల కేంద్రమైన శివ్వంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ శ్రీనివాస్ చారి, సొసైటీ సీఈవో మధుయాదవ్ లు ఆర్ఐ కిషన్ తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పండించిన ధాన్యానికి ప్రభుత్వం సరైన మద్దతు ధరను ఇస్తుందని అందులో భాగంగానే ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ. 2203 లు కాగా, బి గ్రేడ్ వరి ధాన్యానికి 2103 రూపాయల మద్దతు ధర రైతులకు చెల్లిస్తుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ధాన్యం తూకం వేసిన 48 గంటలలో రైతుల ఖాతాలోకి డబ్బులు వేయడం జరుగు తుందన్నారు. మండల వ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు వివరించారు.

# పట్టణంలో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమం



పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి

సదాశివపేట ఏప్రిల్ 8 జనం సాక్షి :

సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి) ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులకు రంజాన్ మాసం సందర్భంగా సదాశివపేట పట్టణంలోని పిట్లలకేరి యందు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడమైనది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పవిత్రంగా పాటించే ఈ ఉపవాస దీక్షలను సోదరులందరు ఎంతో నిష్టగా జరుపుకోంటరాని మరియు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని అందరు ప్రార్థించాలన్నారు. ఇఫ్తార్ విందులు సోదరాభావానికి ప్రత్యేకగా నిలుస్తాయని ఆయన అన్నారు. కులమతాలకు అతీతంగా అందరూ సోదరాభవంతో మెలగాలని వారు కోరారు. తన మేలును కోరుకునే వారందరికీ ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి సత్యనారాయణ కంది కృష్ణ గడీల రాంరెడ్డి సిద్దన్న రాయిపాడు రమేష్ చోటు భాయ్ గుండు రవి చిరు మైనార్టీ మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## చేర్యాలలో కోర్టు ప్రారంభోత్సవానికి సహకరించండి

### డీసీసీ అధ్యక్షులు కొమ్మూరిని కలిసిన న్యాయవాదులు

**చేర్యాల ఏప్రిల్ 08 (జనం సాక్షి):**

చేర్యాలలో కోర్టు ప్రారంభోత్సవానికి సహకరించాలని కోరుతూ చేర్యాల ప్రాంత ఆహహక్ కమిటీ న్యాయవాదులు జనగామ డిసిసి అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. చేర్యాల కోర్టు ప్రారంభోత్సవానికి కావలసిన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ప్రాంత న్యాయవాదుల అడ్ హక్ కమిటీ కన్వీనర్ ఆరేళ్ల వీరమల్లయ్య, కో-కన్వీనర్లు గాజుల రవీందర్, మెరుగు రమేష్, న్యాయవాదులు గూడెపు శ్రీధర్, నీరటి వెంకటేష్, నల్లగొండ సంతోష్, మోకు రాజురెడ్డి, దర్శనం ప్రశాంత్, గుస్క వెంకటేష్, పొన్నం సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## విజ్ఞాన సంపద అందించేవి గ్రంథాలయాలు

### డి.అంజయ్య, మండల విద్యాధికారి

**సదాశివపేట ఏప్రిల్ 8 జనం సాక్షి :**

సదాశివపేట మండలంలోని నందికంది ప్రాథమిక పాఠశాలకు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వారు గ్రంథాలయంకు విద్యార్థులకు చదువుకోవడానికి వీలుగా గ్రంథాలను అందజేశారు. విజ్ఞాన సంపద అందించేవి గ్రంథాలయాలని మండల విద్యాధికారి డి.అంజయ్య తెలిపారు. ప్రథమ్ స్వచ్ఛంద సంస్థవారు అందించిన గ్రంథాలను ఉపయోగించి పఠన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆయన వివరించారు. కథల పుస్తకాలు, నాటికలు, వ్యాసాలు,జాతీయ నాయకుల గ్రంథాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, సిఆర్పి రాజేశ్వర్, నందికంది ఉన్నత పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయురాలు కాన్హోపాత్ర, ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ సుధాకర్, సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ గోపాల్, సి.ఐ.ఎం మంజుల మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జామా మసీదులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రతాప్ రెడ్డి

**తూప్రాన్ ఏప్రిల్ 8(జనం సాక్షి)**

తూప్రాన్ బస్టాండ్ ఎదురుగా గల జామ మసీదులో ముస్లిం సోదరులకు మున్సిపల్ టౌన్ ప్రెసిడెంట్ షేక్ బురాన్ ఇఫ్తార్ విందును ఘనంగా ఏర్పాటు చేసినారు. జామా మసీదులో ఇఫ్తార్ దావత్ లో ముఖ్య అతిథిగా మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు ముస్లిం సీనియర్ నాయకుడు రబ్బాని బురాన్ లకు ఖర్జూర పండును తినిపించి ఉపవాసంను విరమింప చేసినారు. తెలంగాణ ప్రజలందరినీ అల్లా సుఖ సంతోషాలతో చూడాలని ప్రతాప్ రెడ్డి అల్లాను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రబ్బాని బిఆర్ఎస్ ఎండి. అహ్మద్, షబ్బీర్ అలీ సత్తార్, షేక్ అఖిల్, ఖలీల్, షరీఫ్ షకీల్ రహీం సాదిక్ అప్సర్, ఫారుక్, హుసేని, నాయకులు చంద్రారెడ్డి, ఆబోతు రాజు యాదవ్, దశరథ్ గుమ్మడి శ్రీనివాస్ కృష్ణారెడ్డి, చక్రవర్తి, ముస్లిం సోదరులు, బి ఆర్ ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఎండిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

**కొల్చారం ఏప్రిల్ 08 (జనం సాక్షి)**



మండలం ఎనగండ్ల గ్రామంలో భూగర్భ జలాలు ఎండిపోయి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన గణేష్ అనే రైతు తన మూడు ఎకరాల పొలంలో వరి పంట వేయగా భూగర్భ జలాలు అడుగంటిపోయి వరి పంట పూర్తిగా ఎండిపోయింది. పంటను రక్షించుకునేందుకు మూడు బోరు బావులను తవ్వగా అందులో నీరు రాకపోవడంతో అప్పుల పాలయ్యమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి ఎండిపోయిన పంటకు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని రైతు గణేష్ విజ్ఞప్తి చేస్తున్నారు.